క్లుప్తంగా

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వినతి



నిజామాబాద్‌అర్బన్: మాధవనగర్‌లోని నరసన్న కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. గత 25 ఏళ్ల నుంచి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టాలు ఇవ్వాలని వేడుకుంటున్నా ఎవరూ స్పందించడం లేదన్నారు. ఇకనైనా పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆర్డీవోను కలిసిన వారిలో రవీందర్, మారుతి, మల్లేశ్, నర్సింలు గౌడ్, శంకర్ తదితరులు ఉన్నారు.

దేవీప్రియ పాలీ క్లినిక్ ప్రారంభం



నిజామాబాద్ నాగారం: నగరంలోని గాయత్రినగర్ చౌరస్తాలో దేవీప్రియ పాలీ క్లినిక్‌ను వైద్యులు జగన్ కుమార్, చంద్రశేఖర్, సుర్జిల్ బాబు తెద్దు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యజమాని బొద్దుల దేవేందర్ మాట్లాడుతూ.. తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గాయత్రినగర్‌తోపాటు సాయినగర్, కోటగల్లి, పద్మానగర్, హనుమాన్ నగర్, తదితర కాలనీవాసులు క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు ఇప్పకాయల కిశోర్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఎస్ఈని కలిసిన నాయకులు



సుభాష్‌నగర్: నగరంలోని ఆర్యనగర్‌లో ఉన్న ట్రాన్స్‌కో ఎస్ఈ(ఆపరేషన్స్) నరసింహారావును టీజీఎస్‌పీఈఏ నూతన కార్యవర్గ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గానికి ఎస్ఈ నరసింహారావు శుభాకాంక్షలు తెలిపారు. బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్(ఏడీఈ), కోశాధికారి మల్లికార్జున్(ఏడీఈ), అసోసియేట్ సెక్రటరీలు ఎస్ లింబాద్రి (ఏడీఈ), టి మహేశ్(ఏడీఈ), మహిళా ప్రతినిధులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏడీఈ రెంజర్ల బాలేశ్, ట్రాన్స్ కో, డిస్కామ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బస్ డిపోలో కార్తీక మాస వనభోజనాలు



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని నిజామాబాద్–2 బస్ డిపోలో ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలను బుధవారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆర్ఎం టి జ్యోత్స్న మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు డిపోలో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంలు వి శంకర్, ఎన్ సరస్వతి, పర్సనల్ మేనేజర్ పద్మజా, డిపో మేనేజర్లు ఆనంద్, సాయన్న, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



నిజామాబాద్‌అర్బన్: భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15న నిర్వహించే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని యూఎస్ఎఫ్ఐ ఆలిండియా నగర కార్యదర్శి మహేశ్ అన్నారు. ఈ మేరకు మహాసభ కరపత్రాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేణు, బాపురావు, పవన్, నిఖిల్, వరదరాజ్ పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌కు డాక్టరేట్

బోధన్: పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణగల్లీకి చెందిన అనిల్‌కుమార్‌కు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జేఎస్ విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. నవంబర్ 29న ఆ యూనివర్సిటీ ప్రాంగణంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నట్లు ఆయన బుధవారం తెలిపారు. ప్రొఫెసర్ కేవీ భాస్కర్‌రావు పర్యవేక్షణలో 'అడ్వాన్స్‌డ్ ఇమేజ్ రికగ్నిషన్ విత్ కన్వొల్యూషన్ న్యూరల్ నెట్‌వర్క్'అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టా అందించారని పేర్కొన్నారు.

అడవుల రక్షణ అందరి బాధ్యత

- నిజామాబాద్ ఎఫ్ఆర్‌వో సంజయ్‌గౌడ్
- అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా అంతటా వనదర్శిని కార్యక్రమం



సెయింట్ సేవియర్స్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

సాక్షి నెట్‌వర్క్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అడవుల రక్షణ అందరి బాధ్యత అని నిజామాబాద్ ఎఫ్ఆర్‌వో సంజయ్‌గౌడ్ అన్నారు. బుధవారం సారంగపూర్ పరిధిలోని అర్బన్‌పార్క్‌లో అటవీ శాఖ అధికారులు సెయింట్ సేవియర్స్ పాఠశాల విద్యార్థులకు అటవీ ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌వో మాట్లాడుతూ.. వన్యప్రాణుల ప్రాముఖ్యత, పచ్చదనం, ప్రకృతి గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పార్క్ ప్రాంతాన్ని తిరిగి ఒక్కో అంశంపై వివరించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. సిరికొండ అటవీ ప్రాంతంలో సత్యశోధక్ పాఠశాలల విద్యార్థులకు అడవుల ఆవశ్యకతపై అటవీ సిబ్బంది అవగాహన కల్పించారు. వన్యప్రాణుల గురించి వివరించారు. అడవులను నరికితే కలిగే అనర్థాల గురించి వివరించారు. డీఆర్వో గంగారాం, సెక్షన్ అధికారులు సాయికిరణ్, లచ్చయ్య, సిబ్బంది, సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారులు మండల కేంద్రంలోని జ్ఞాన వాగ్దేవి విద్యాలయం విద్యార్థులతో కలిసి వనదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అడవులు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటడంలో, అడవులను పెంచడంలో భాగస్తులు కావాలని రేంజ్ అధికారి రవి మోహన్ బట్ సూచించారు. అడవుల ఆక్రమణ, వన్యప్రాణుల వధ వల్ల జీవవైవిద్యం దెబ్బతింటుందని అన్నారు. అధికారులు అతీఫ్, భాస్కర్, ఉదయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిరికొండలో..



ఇందల్వాయిలో..

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి



ధర్నా చేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా పార్టీ కార్యదర్శి వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో–1 ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమన్నారు. ఈ పథకానికి మహిళల నుంచి మంచి స్పందన వచ్చిందనీ, కానీ ప్రయాణికుల రద్దీ పెరుగుతుంటే ప్రభుత్వం బస్సుల సంఖ్య తగ్గిస్తోందన్నారు. అదనపు బస్సులు పెంచాల్సిన సమయంలో తగ్గించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారి అన్నారు. ప్రభుత్వం స్పందించి బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం వెంకన్న, సాయన్న, ఎం సుధాకర్, కె గంగాధర్, డి రాజేశ్వర్, డి కిషన్, బి మురళి, కె సంధ్యారాణి, కె గణేశ్, సాయిబాబా, మోహన్, సాయి రెడ్డి, అమూల్య, లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో ఇరువర్గాల ఘర్షణ



దాడిలో గాయపడిన బొడ్డు గంగారెడ్డి

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ గ్రామశివారులో గల సర్వే నంబర్ 591, 592, 593లోని భూమి వివాదంలో ఇరువర్గాల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. దాడిలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు, గ్రామస్తుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మాజీ ఎంపీపీ భర్త బొడ్డు గంగారెడ్డి సిర్‌పూర్ శివారులోని ఆరున్నర ఎకరాల భూమిని సప్తగిరి అనే వ్యక్తికి విక్రయించాడు. ఆ భూమిని సప్తగిరి నగరానికి చెందిన మధుసూదన్‌రెడ్డికి విక్రయించాడు. ఇటీవల రిజిస్ట్రేషన్ కూడా పూర్తయ్యింది. కానీ భూమి ఎక్కడుందో తెలీదు. అయితే మధుసూదన్‌రెడ్డి కూలీలతో కలిసి భూమిని చదునుచేస్తున్న విషయం తెలుసుకున్న బొడ్డు గంగారెడ్డి, కౌలుదారుడు గుండు నాయక్ కలిసి న్యాయం చేయాలని అదనపు పోలీస్ కమిషనర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం భూమి వద్దకు వచ్చి పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాలు దాడి చేసుకున్నాయి. గంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి వర్గీయులకు గాయాలయ్యాయి. దాడి విషయమై మధుసూదన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఆ భూమి వివాదం గత కొంతకాలంగా కొనసాగుతూనే ఉంది. కోర్టులో కేసు కూడా ఉందని తెలిసింది. క్షేత్రస్థాయిలో భూమి తక్కువగా ఉండగా, పట్టాబుక్కుల్లో మాత్రం ఎక్కువగా ఉందని తెలిసింది. ఎవరి భూమి ఎక్కడుందో తెలియకపోవడం, భూమి తక్కువగా వస్తుందనే ఆందోళనతో రైతుల మధ్య ఈ వివాదం కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు సర్వే చేస్తే తప్ప స్పష్టత వచ్చే అవకాశం లేదని తెలిసింది.

నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యం



జాడి జమాల్‌పూర్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



విద్యార్థి తండ్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్: నాణ్యమైన విద్యుత్తు సరఫరాను అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వ లక్ష్యమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో, పట్టణంలోని ఆచన్‌పల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసిన దాఖలు లేవన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే సబ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అవసరం మేరకు జిల్లా కేంద్రంలో న్యాల్‌కల్, ఫులాంగ్ రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్లు, బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో సబ్ స్టేషన్, సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్, సాలూర క్యాంప్ రైతుల అవసరం మేరకు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బోధన్ పట్టణంలో విద్యుత్ వాఖ డీఈ కార్యాలయం కోసం 800 గజాల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు, వినియోగాదారులు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనంతరం బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో సంతు సేవాలాల్, రామారావు విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ విఠల్, ట్రాన్స్‌కో డీఈ ఎండీ ముక్తార్, ఏడీఈ తోట రాజశేఖర్, ఏడీఈ నాగేశ్, ఏఈలు కృష్ణ, కల్యాణ్, నాయకులు, అధికారులు ఉన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

బోధన్‌టౌన్: కాకతీయ విద్యాసంస్థలో మృతి చెందిన విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు అధైర్యపడొద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం మృతి చెందిన విద్యార్థి జస్వంత్‌రెడ్డి ఇంటికి వెళ్లి తండ్రి భాస్కర్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యార్థి మృతికి కారణమైన విద్యాసంస్థపై కేసు నమోదయ్యేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థి పోస్టుమార్టం జాగ్రత్తగా జరిగేలా చూడాలని విద్యార్థి తండ్రి ఎమ్మెల్యేను కోరారు.

వ్యవసాయ మోటార్ల చార్జీలు చెల్లించాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కస్టమర్ చార్జీలను చెల్లించాలని విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్, ఏఈ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి ఏడాది డిసెంబర్ నెలలో రూ.360 కట్టాల్సి ఉంటుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి స్థానిక లైన్‌మెన్ లేదా ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. మండల పరిధిలో మొత్తం 5,500 పైగా వ్యవసాయ బోర్లు ఉన్నాయని పేర్కొన్నారు.

ఆధ్యాత్మికం

నల్లవెల్లిలో అయ్యప్ప పడిపూజ



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లిలో బుధవారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. మహా పడిపూజలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురుస్వామి గంగారెడ్డి, తిరుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి స్వాములు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించండి

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్‌లో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించారు. ఆలయ గోపురానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు విఠల్, అరుణ్, రాజేశ్వర్‌గౌడ్, కుమ్మరి రాజు, పుప్పాల రాజేశ్వర్, ఆయిల శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

శంభులింగేశ్వర హుండీ ఆదాయం లెక్కింపు



నిజామాబాద్ రూరల్: నగరంలోని శంభులింగేశ్వర ఆలయ హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ పరిశీలకురాలు కమల ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. నాణాలు, నోట్ల రూపంలో మొత్తం రూ.44,022 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీరాంరవీందర్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు జిల్లా కేంద్రంలో ర్యాలీ

ఖలీల్‌వాడి: ఏసీబీ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి నెహ్రూ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ర్యాలీలో స్కూల్ విద్యార్థులు, ఎన్జీవోలు, ఏసీబీ సిబ్బంది పాల్గొంటారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

తమిళనాడు మార్కెట్ కమిటీ సందర్శన



కమ్మర్‌పల్లి: తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు స్టడీ టూర్‌కు వెళ్లిన కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు బుధవా రం తమిళనాడులో పసుపు మార్కెట్‌గా ప్రసిద్ధి చెందిన సేలం, ఈ రోడ్ మార్కెట్ కమిటీలను సందర్శించారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ కార్యకలాపాలు, మార్కెట్‌ను రైతులు వినియోగించుకునే తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుకోడానికి రెగ్యులేటెడ్ మార్కెట్‌లోకి తీసుకొచ్చి బిడ్డింగ్ చేసుకునే విధానం, గిడ్డంగుల్లో నిల్వ చే సే పద్ధతులను మార్కెట్ కమిటీ సిబ్బంది తెలియజేసినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు.

రుణమాఫీ, బోనస్ ఒక చరిత్ర

- త్వరలో ఎడ్యుకేషన్ హబ్‌గా డిచ్‌పల్లి
- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సుద్దపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డిచ్‌పల్లి: కాంగ్రెస్ ఏడాది పాలనలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్ దేశంలో ఒక చరిత్ర అని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ప్రజా పాలనలో రైతులు పండగ చేసుకుంటుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. బుధవారం డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామంలోని గ్రంథాలయానికి ఇచ్చిన సామాగ్రిని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం పథకం ద్వారా సాగునీరు రాలేదన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో నిరంతరం ఉచిత విద్యుత్ ఇవ్వడంతో అధిక ధాన్యం పండిందన్నారు. ప్రాణహిత చేవేళ్ల పథకం 20, 21 ప్యాకేజీ ద్వారా రెండేళ్లలో నియోజకవర్గానికి సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల రాబోతుందని తద్వారా జిల్లాలో డిచ్‌పల్లి ఎడ్యుకేషన్ హబ్‌గా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుద్దపల్లి గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు, రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. సుద్దపల్లి గ్రంథాలయంలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 13 మంది విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. గ్రంథాలయంలో వైఫై, తాగునీరు అందిస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శేఖర్ గౌడ్, మునిపల్లి సాయిరెడ్డి, కంచెట్టి గంగాధర్, చిన్నోల్ల నర్సయ్య, అమతాపూర్ గంగాధర్, ధర్మాగౌడ్, వాసు, శ్యాంసన్, సుబ్బయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామకష్ణ, గంగారాం, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాజేశ్



రాజేశ్‌కు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే

మోపాల్: యూత్ కాంగ్రెస్ మోపాల్ మండల అధ్యక్షుడిగా మంచిప్ప గ్రామానికి చెందిన తూర్పు రాజేశ్ విజయం సాధించారు. రెండు నెలల క్రితం ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించింది. తాజాగా బుధవారం ఐవైసీ ఫలితాలను ప్రకటించింది. అధ్యక్షుడిగా తూర్పు రాజేశ్, ఉపాధ్యక్షులుగా ధర్పల్లి దినేశ్‌కుమార్, దియావత్ వంశీ కృష్ణ, ప్రధానకార్యదర్శిగా సింగంపల్లి రాజేశ్, కార్యవర్గ సభ్యుడిగా బానోత్ రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించిన తూర్పు రాజేశ్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిఠాయిలు తినిపించి సంబురాలు చేశారు. నాయకులు ఉమ్మాజి నరేశ్, గోవూరు మహేశ్‌రెడ్డి, దినేశ్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూరల్ అధ్యక్షుడిగా మహేందర్



మహేందర్

సిరికొండ: యూత్ కాంగ్రెస్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన ఏశాల మహేందర్ ఎన్నికయ్యారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఓటింగ్‌లో మహేందర్ 5560 ఓట్లు సాధించి అధ్యక్షుడిగా గెలుపొందారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో ఎన్నికల్లో విజయం సాధించినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

రూరల్ ఎమ్మెల్యే నివాసంలో సమగ్ర కుటుంబ సర్వే



అధికారులకు సర్వే పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సర్వేలో భాగంగా వచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరించి తమ కుటుంబ వివరాలు తెలిపారు.

చేనేత వస్త్రాల ధరలపై 40 శాతం తగ్గింపు

నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా టెస్కో చేనేత వస్త్రాలపై 40 శాతం తగ్గింపు ఉందని సంబంధిత అధికారులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు నగరంలోని రాష్ట్రపతిరోడ్డులో ఉన్న టెస్కో విక్రయశాలలో అన్నిరకాల చేనేత వస్త్రాలపై 40 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఈనెల 9వ తేదీ వరకు చేనేత వస్త్రాలపై తగ్గింపు వరిస్తుందని ఉమ్మడి జిల్లాల చేనేత వస్త్రాలయ డీఎంవో జనార్దన్ కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,200	వెండి(కిలో)	95,200
22 క్యారెట్స్	73,075		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
జీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-9.45, 1.45,5.50,9.50
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)- 6.00, 10.00,2.00,6.05,10.05

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)- 2.05, 6.10,10.15,2.20,6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.20,5.25, 9.30,1.35,5.40,9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-1.50,5.55, 10.00,2.05,6.10,10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-1.35,5.40,9.45, 1.50, 5.55 ,10.00
లలితామహల్	పుష్ప-2(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)